'సోమశిల'లో 42 టీఎంసీల నీటినిల్వ

అనంతసాగరం: సోమశిల జలాశయానికి ఎగువ నుంచి శుక్రవారం 13,053 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా ప్రస్తుతం 42.080 టీఎంసీలకు చేరుకొంది. దిగువ డెల్టాకు 1,050, కండలేరుకు 6,000, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కులు నీటిని సరఫరా చేస్తున్నారు.

ఎంవీఐలకు పదోన్నతి

నెల్లూరు (క్రైం): జిల్లా రవాణా శాఖలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లుగా (ఎంవీఐ) విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులకు ఆర్టీవోలుగా పదోన్నతి కల్పించి, బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు డీటీసీ కార్యాలయంలో ఎంవీఐ డీఎస్.కృష్ణకిశోర్ పదోన్నతి పొంది గూడూరు ఆర్టీవోగా, కే మురళీ మోహన్ పదోన్నతి పొంది, తిరుపతి ఆర్టీవోగా బదిలీ అయ్యారు. కందుకూరు ఆర్టీవోగా వీవీఎస్ లక్ష్మి పదోన్నతిపై రానున్నారు.



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు

మట్టి గణపతులకీ జై

సీఎంఆర్ చంద్రన బ్రదర్స్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

నెల్లూరు (సాంస్కృతికం) : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజిద్దామని ఎస్పీ కృష్ణకాంత్ జిల్లావాసులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి నగరంలోని సీఎంఆర్ చందన బ్రదర్స్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్తంగా నిర్వహించిన మట్టి గణపతుల విగ్రహాల పంపిణీలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. సీఎంఆర్ చందనా బ్రదర్స్ అధినేత మావూరి శ్రీనివాసులు, రాజీ యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య మాట్లాడుతూ ఆత్రేయపురం పూతరేకులతో 12 అడుగుల గణేష్ ప్రతిమను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజరు హరికృష్ణ, బూరో ఇన్‌చార్జి నాగరాజు, అడ్వర్టయిజ్‌మెంట్ ఇన్‌చార్జి అబ్దుల్ రహీం, ఏబీఎన్ బ్యూరో మహేష్, సీఎంఆర్ చందన బ్రదర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణపతిం భజే!

నేడు వినాయక చవితి

జిల్లాలో చవితి వేడుకలకు భారీ ఏర్పాట్లు



నెల్లూరు : ఎన్ని వినాయక ప్రతిమలో..

నెల్లూరు (సాంస్కృతికం) : సకల విఘ్నాలను తొలగించి, ప్రతి కార్యంలోనూ ప్రథమ పూజను అందుకునే మహాగణపతి ప్రకృతి దేవుడు. భాద్రపద శుద్ధ చవితి నాడు విఘ్నేశుడి జనన వేడుకలను వినాయక చవితిగా ఇంటింటా జరుపుకుంటారు. ఏకవింశతి (21 రకాల) పత్రాల సమ్మిళితమైన పత్రితో ఏకదంతుడిని ప్రత్యేకంగా అర్చిస్తారు. వినాయక చవితి పండుగ ఆధ్యాత్మికతతోపాటు ఐకమత్యాన్ని కూడా పెంపొందిస్తుంది. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో దేశ ప్రజలను సంఘటితం చేసి దేశభక్తిని రగిల్చేందుకు నాయకులు వినాయక చవితి పండుగను సాధనంగా ఉపయోగించారు. సామూహికంగా, బహిరంగంగా వినాయక చవితి పండుగను జరుపుకునే ఆనవాయితీని ప్రారంభించారు. నేటికీ అది కొనసాగుతోంది. అయితే ప్రకృతి హితంగా జరుపుకోవాల్సిన చవితి వేడుకలను ఆధునిక పోకడలు, ఆర్భాటాలతో ప్రకృతికి విఘాతం కలిగించే పండుగలా మార్చేశారు. మట్టి బొమ్మల స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వాటిని ఉపయోగించి నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై ప్రాణాంతక వ్యాధులను వ్యాప్తి చేస్తున్నాయి. కాగా, చవితి వేడుకలకు జిల్లాలోని ఊరూవాడ ముస్తాబయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 6వేలకుపైగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్క నెల్లూరులోనే దాదాపు వెయ్యి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. పలు కూడళ్లలో పందిళ్లు, భారీ సెట్టింగులతో పెద్ద ఎత్తున ఉత్సవాలకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. ఈ నెల 11వతేదీ వరకు నగరంలో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. చవితి వేడుకల్లో భాగంగా గణపతి విగ్రహాల నిమజ్జనానికి నెల్లూరు చెరువులోని గణేష్ ఘాట్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. క్రేన్లు, విద్యుద్దీపాలంకరణ, సీసీ కెమెరాలు, ప్రసాదం కౌంటర్లు, పోలీసు బందోబస్తు, ఫ్లడ్‌లైట్ వెలుగుల్లో ఘాట్ ప్రాంతం కళకళలాడుతోంది. శనివారం ఈ ఘాట్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు భక్తులకు అంకితం చేస్తారు.

● బజార్లు కళకళ

నెల్లూరు నగరానికి చవితి కళ వచ్చేసింది. గణపతి పూజకు అవసరమైన సామగ్రితో దుకాణాలను అన్ని ప్రాంతాల్లో రోడ్ల పొడవునా ఏర్పాటు చేశారు. దీంతో కొనుగోలుదారులతో బజార్లు కళకళలాడుతున్నాయి. అయితే పూజా పత్రి, అరటి పిలకలు, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, చెరకుగడలు... ఇలా అన్నింటి ధరలు భగ్గుమంటున్నాయి. అయినా చవితిని ఘనంగా జరుపుకునేందుకు కొనుగోళ్లకు తరలివచ్చిన జనంతో వీధుల్లో రద్దీ నెలకొంది.

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్పీ

నెల్లూరు (క్రైం) : ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు లోబడి వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్పీ కృష్ణకాంత్ సూచించారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గణేష్ ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చేపడుతున్న చర్యలు, పుత్తా ఎస్టేట్ వద్ద ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లను పరిశీలించారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుని అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెన్నావారధి సమీపంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కూడా శుక్రవారం రాత్రి ఎస్పీ పరిశీలించారు.

జైబోలో గణేష్ మహరాజ్‌కీ..!



కాపువీధి, లస్సీ సెంటర్‌లలో..





నెల్లూరులోని బారకాసు సెంటర్‌లో..



అయ్యప్పగుడి సెంటర్‌లో ఆకట్టుకునేలా విద్యుద్దీప అలంకరణ

నెల్లూరు : గాంధీబొమ్మ వద్ద కోటను తలపించేలా ముఖద్వారం



కాలనీ ఆరంభం నుంచి చివరి దాకా మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలు.. వాటి మధ్యలో అరటి చెట్లు, వాటికి మామిడి తోరణాలు.. అందమైన పూల అలంకరణలు... వివిధ రకాలు వస్త్రాలతో రూపుదిద్దుకున్న పందిళ్లు అబ్బో బొజ్జ గణపయ్య కోసం జిల్లావ్యాప్తంగా భారీ ఏర్పాట్లే జరిగాయి. శనివారం 'వినాయక చవితి' సందర్భంగా విఘ్నేశ్వర ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోళ్లతో జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. స్తోమతకు తగ్గట్టు భారీ ఎత్తయిన రంగు రంగుల గణనాథులను నగరం, పట్టణాల నుంచి కొనుగోలు చేసి వాహనాల ద్వారా సొంతూళ్లకు తరలించారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం కూడా విస్తృత ఏర్పాట్లు చేసింది. ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా ఎక్కడా ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

- ఆంధ్రజ్యోతి బృందం



అరెయ్.. జాగ్రత్తగా పట్టుకో!



ఆత్మకూరులో..

పొదలకూరు బస్టాండు సెంటర్‌లో సందడి



వరద బాధితులకు సాయం చేయకపోగా విమర్శిస్తారా!?

- సంగం, పెన్నా బ్యారేజీలు పూర్తికాకుండానే పేర్లు పెట్టుకున్నారు
- వైసీపీ నేతలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఫైర్



మాట్లాడుతున్న టీడీపీ నేత బీద రవిచంద్ర

నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 6 : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు వైసీపీ నేతలు సాయం చేయకపోగా టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించటం సిగ్గుచేటని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విజయవాడలో వరద సంభవించినప్పటి నుంచి నిరంతరం వరద నీటిలో తిరుగుతూ బాధితులను ఆదుకుంటూ సమీక్షల ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. కృష్ణానది రిటైనింగ్ వాల్(రక్షిత గోడ) ఫేజ్-1 నిర్మాణాన్ని టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తే అది తామే కట్టినట్టు అసత్యపు ప్రచారాలు చేస్తూ ఆ వాల్ వద్దే ఫొటోలు దిగుతున్నారని విమర్శించారు. వరద బాధితులను ఆదుకోవాలన్న ఇంగిత జ్ఞానం కూడా వైసీపీ నేతలకు లేదని ఆగ్రహించారు. ఏబీఎస్ రాధాకృష్ణ పవర్ ప్రాజెక్టు వల్ల అడ్డంకులు వచ్చాయని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దేశంలోనే మొదటిసారిగా డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహార పొట్లాలు అందించిన దార్శనికుడు చంద్రబాబు అని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కొనియాడారని గుర్తు చేశారు. జిల్లాలో టీడీపీ ప్రభుత్వంలోనే సంగం, నెల్లూరు బ్యారేజీల పనులు 75 శాతం పూర్తి చేశారని, అయితే కొరవ పనులేమి చేయకుండానే తమ పేర్లు పెట్టుకున్నారని వైసీపీ నేతలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక అనూరాధ, రాజానాయుడు, పనబాక భూలక్ష్మి, జలదంకి సుధాకర్, హరిబాబు పాల్గొన్నారు.

మోటార్ బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



ఉదయగిరి వైద్యశాలలో చికిత్స పొందుతున్న నరసింహులు

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 6: బండగానిపల్లి ఘాట్ రోడ్డులోని మలుపు వద్ద శుక్రవారం రెండు మోటార్ బైక్‌లు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల మేరకు.. జీ.చెర్లోపల్లి గ్రామానికి చెందిన కేశవులు, ఓబులప్రసాద్‌లు ఉదయగిరి నుంచి స్వగ్రామానికి వెళుతుండగా, లింగంనేనిపల్లి గ్రామానికి మెడబలిమి నరసింహులు, సొదం శ్రీనివాసులు పని నిమిత్తం ఉదయగిరికి వస్తున్నారు. ఈ తరుణంలో ఘాట్‌రోడ్డులో ప్రమాదవశాత్తు ఆ రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కేశవులు, నరసింహులకు తీవ్ర గాయాలు కాగా, ఓబులప్రసాద్, శ్రీనివాసులకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108లో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేశవులకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం ఆత్మకూరుకు తరలించారు. పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం దుకాణంలో చోరీ



చోరీ జరిగిన చెముడుగుంట ప్రభుత్వ మద్యం దుకాణం

వెంకటాచలం, సెప్టెంబరు 6: మండలంలోని చెముడుగుంట పంచాయతీ పరిధిలో బుజబుజ నెల్లూరు సమీపంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారు జామున చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మద్యం దుకాణం వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న జలదంకి మధుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి దుకాణం తాళాలు పగులకొట్టి రూ.2.60 లక్షల నగదు చోరీచేసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు సీఐ సుబ్బారావు సంఘటనా స్థలానికి చేరుకుని సిబ్బందితో కలిసి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్‌టీమ్ నిపుణులను పిలిపించి వేలిముద్రాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెల మృతి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), సెప్టెంబరు 6: నర్రవాడ పంచాయతీలోని గుదేవారిపాలెం పాడి రైతు పచ్చవ శ్రీధర్‌కు చెందిన రెండు గేదెలు శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాయి. పశు వైద్యశాల సమీపంలో మేత మేస్తుండగా కిందపడిన విద్యుత్ తీగలను తొక్కడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, పాడి గేదెల జీవనాధారంగా బతుకుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	107
లేయర్ లైవ్	105
స్కిన్ చికెన్	200
స్కిన్‌లెస్	220
లేయర్	178

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.6914
వెండి కిలో ధర	రూ. 85,700
వెండి ఒక గ్రాము	రూ. 88.70

క్షుద్రపూజల ఇల్లు దగ్ధం

- గ్రామస్థుల పనేనా..?

ఏఎస్‌పేట, సెప్టెంబరు 6: గండువారిపల్లిలోని ఓ ఇంట్లో ఇటీవల గుప్త నిధుల కోసం క్షుద్రపూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఇంట్లో శుక్రవారం తెల్లవారు జామున మంటలు చెలరేగి ఇంట్లోని సామాన్లు మొత్తం కాలి బూడిదయ్యాయి. ఎవరూ లేని ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లో నుండి పొగలు రావడం స్థానికులు గమనించారు. వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వచ్చి మంటలు అదుపు చేశారు. గ్రామ నడిబొడ్డున నివాసల మధ్యలో ఉన్న ఇంట్లో క్షుద్ర పూజలు నిర్వహించడం గ్రామానికే అరిష్టం అని భావించి అర్ధరాత్రి సమయంలో స్థానికులే ఇంటికి నిప్పు పెట్టి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు.

వరద బాధితులను ఆదుకోండి!

- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- కోటంరెడ్డి దంపతులను అభినందించిన సీఎం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న కోటంరెడ్డి దంపతులు

నెల్లూరు (వైద్యం) సెప్టెంబరు 6 : వరద బాధితులను ఆదుకునేందుకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డిలా అందరూ కదిలిరావాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. వరద బాధితుల సహాయార్థం కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి దంపతులు రూ.10 లక్షల సాయం అందజేశారు. శుక్రవారం విజయవాడ కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విరాళపు చెక్కును కోటంరెడ్డి అందజేశారు. నందమూరి బాలకృష్ణ సేవా సమితి తరఫున కోటంరెడ్డి రూ.5లక్షలు, కోటంరెడ్డి సంధ్య మరో రూ.5 లక్షలు అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిద్దరినీ అభినందించారు. కోటంరెడ్డి ఆలోచన అందరికీ స్ఫూర్తినిస్తుందని ప్రశంసించారు. కోటంరెడ్డి మాట్లాడుతూ పాతికేళ్ల యువకుడిలా వరద బాధితులకు సీఎం చేస్తున్న సేవ తమకు స్ఫూర్తి అని అన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న బురద రాజకీయాలు వల్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ప్రాంతాలకు వెళ్లిన ప్రతీచోట వైసీపీ నేతలకు నిరసనలు వ్యక్తమవుతున్నాయని వెల్లడించారు.

పరిసరాల శుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరం



నీటి నిల్వ తొట్టెలను పరిశీలిస్తున్న హసేనమ్మ

సంగం, సెప్టెంబరు 6: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాలను అరికట్టవచ్చని జిల్లా మలేరియా అధికారి హసేనమ్మ తెలిపారు. శుక్రవారం ఆమె పెరమనలోని డెంగ్యూ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామంలోని పలు ఇళ్లలో నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందికి సలహాలు ఇచ్చారు. ఆరోగ్యంపై స్థానికులకు వైద్యులు తెలియజేశారు. పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేగా నీటి తొట్టెలు, కూలర్లు, టైర్లు, ప్లాస్టిక్ కవర్లు తదితర వాటిపై నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఖాదర్‌బాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

- నెల్లూరు నగర తహసీల్దారు షఫీమాలిక్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నెల్లూరు (వెంకటేశ్వరపురం), సెప్టెంబరు 6 : నెల్లూరులోని భగత్ సింగ్ కాలనీలో పెన్నానది పరీవాహక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు నగర తహసీల్దారు షఫీమాలిక్ హెచ్చరించారు. కబ్జాచేయడం...కట్టేయడం అనే శీర్షికతో గురువారం సంచికలో ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. శుక్రవారం అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మాణాలను వెంటనే ఆపాలని ఆదేశించారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ఏపీ ఓఎస్ఎస్ డైరెక్టర్ నాగేశ్వరరావు

నెల్లూరు (విద్య), సెప్టెంబరు 6 : జిల్లాలోని పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీ ఓఎస్ఎస్ డైరెక్టర్ నాగేశ్వరరావు ఆదేశించారు. నెల్లూరులోని ఐఎంఏ హాలులో శుక్రవారం జిల్లాలోని 42 పీఎంశ్రీ పాఠశాలల సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో అన్ని నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. క్రీడామైదానాలు, రసాయనశాస్త్ర ప్రయోగశాలల నిర్మాణంలో రాజీ పడవద్దన్నారు. డీఈవో రామారావు మాట్లాడుతూ జిల్లాలో త్వరలో నిర్వహించనున్న పాఠశాలల క్రీడలకు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యేలా వ్యాయామ ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూడైస్ నమోదు, పాఠశాలల సముదాయాల పునః నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి, సెక్టోరియల్ అధికారులు, ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్



నిందితుల వివరాలు తెలుపుతున్న నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

నెల్లూరు,(క్రైం), సెప్టెంబరు 6: సెటిల్‌మెంట్ తాలుకూ నగదు పంపకాల్లో ఏర్పడిన విభేదాలతోనే నగరంలో పౌల్ అనే వ్యక్తి హత్య జరిగిందని నగర డీఎస్పీ డీ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో వివరాలను మీడియాకు తెలియజేశారు. బోగోలు మండలం చెన్నారెడ్డి పాళెం గ్రామానికి చెందిన ఎం పౌల్ (36) కొంత కాలంగా నగరంలోని ముత్యాల పాలెంలో నివసిస్తున్నాడు. నగరానికి చెందిన ప్రభుసాయి, ఎస్ జయప్రకాష్ అలియాస్ జయ ఆయనకు స్నేహితులు. వీరు సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తూ వచ్చిన నగదును సమానంగా పంచుకునే వారు. ఓ సెటిల్‌మెంట్‌కు సంబంధించిన నగదు పంపకాల్లో పౌల్, జయ మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో జయను చంపేస్తానని ఇటీవల పౌల్ బెదిరించాడు. దీంతో పౌల్‌ను అడ్డుతొలగించుకోవాలని జయ, ప్రభుసాయి నిర్ణయించుకున్నారు. కనుపర్తిపాడుకు చెందిన జీ వెంకట దుర్గాప్రసాద్ అలియాస్ దుర్గాతో కలిసి పౌల్‌ను హత్య చేసేందుకు పథకం రచించారు. ఈ నెల 2వ తేదీ అర్ధరాత్రి ముత్యాలపాలెంలోని పౌల్ ఇంటికి సమీపంలో కాపుకాచారు. పౌల్ బైక్‌పై ఇంటికి వస్తుండగా అడ్డుకొని కత్తులు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. పౌల్ భార్య కవిత ఫిర్యాదుతో బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. శుక్రవారం నిందితులను అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు, ఎస్ఐ విజయశ్రీనివాస్, ఏఎస్ఐ శ్రీనివాసరాజు, హెచ్‌సీలు జయరామయ్య, సుధాకర్ రావు, రమేష్, వెంకటరావు, కానిస్టేబుళ్లు శ్రీహరి, తిరుపతిని ఎస్పీ అభినందించారని డీఎస్పీ తెలిపారు.

లక్ష మందికి ఉపాధి కల్పనే లక్ష్యం

- ప్రతిపాదనలు పంపండి.. ఎన్ని పనులైనా మంజూరు చేస్తా : కలెక్టర్



సంగం: ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్

సంగం/ఏఎస్‌పేట, సెప్టెంబరు 6 : ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ప్రతిరోజూ లక్ష మందికి పనులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శుక్రవారం సంగం, ఏఎస్ పేట మండలాల్లో ఆయన పర్యటించారు. తొలుత సంగం బీరాపేరు సమీపంలోని పంట కాలువల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. చేస్తున్న పనులు, కూలీ తదితర అంశాలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంగం - కలిగిరి రహదారిలోని చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని తొట్టెల్లో వానపాములను వదిలారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ప్రతిరోజు 60 వేల మంది ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ పనులను రైతు సాధికారిక సంస్థ, డ్వామాతో అనుసంధానం చేసి ఈ సంఖ్యను లక్ష వరకు పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. పంట కాలువల్లో పూడికతీత, గ్రావెల్ రోడ్లు, పొలాల్లోకి బాటలు, చెరువుల అభివృద్ధి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపితే ఎన్ని పనులైనా మంజూరు చేస్తామన్నారు. కూలీలు, స్థానిక ప్రజాప్రతినిధులు పనులను గుర్తించి ఉపాధి సిబ్బందితో ప్రతిపాదనలు పంపేందుకు సహకరించాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకరావడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఏఎస్ పేటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని, తెల్లపాడు గ్రామంలోని హౌసింగ్ లేవుట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట డ్వామా పీడీ శ్రీనివాసులు, డీపీవో సుస్మిత, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, ఇన్ చార్జి ఎంపీడీవోలు అప్పాజీ, శ్రీనివాసులు, తహసీల్దారు సోమ్లా నాయక్ ఉపాధి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల త్రీప సైడ్ వాలీబాల్ విజేతలు ప్రకాశం, అనంతపురం జట్లు



విన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న అనంతపురం జిల్లా బాలికల జట్టు

కావలి టౌన్, సెప్టెంబరు 6: కావలి పట్టణం మద్దూరుపాడులోని డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురు, శుక్రవారాల్లో జరిగిన అండర్-14 అంతర్ జిల్లాల త్రీప సైడ్ వాలీబాల్ బాలబాలికల విభాగాల్లో ప్రకాశం, అనంతపురం జట్లు విజేతలుగా నిలిశాయి. త్రీప సైడ్ వాలీబాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్రంలోని 9 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో ప్రకాశం, బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్లు విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రదానం కార్యక్రమంలో డీబీఎస్ కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంతర్ జిల్లాల స్థాయి పోటీలకు డీబీఎస్ వేదికవ్వడం సంతోషంగా ఉందన్నారు. త్రీప సైడ్ వాలీబాల్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మహారాష్ట్రలోని షిరిడీలో ఆత్మ మాలిక్ స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ రావు, పీడీ కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య ద్వారా వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సులు

నెల్లూరు(వ్యవసాయం), సెప్టెంబరు 6 : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గుంటూరు లాం ఫాం సార్వత్రిక దూరవిద్యా కేంద్రం ద్వారా రైతులు, మహిళలు, యువతకు వ్యవసాయ విద్యను అందించేందుకు సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించినట్లు నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) కోఆర్డినేటర్ డాక్టర్ జీ లలితాశివజ్యోతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సుల ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతులు, ప్రయోగ కార్యక్రమాల ద్వారా అందిస్తారని తెలిపారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కోర్సులు దోహదపడుతాన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సును 4వారాల వ్యవధితో నిర్వహిస్తారని, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 20లోపు రూ.1500లు ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8008788776, 8309626619 నెంబర్లను కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

హైస్కూళ్లను పరిశీలించిన జడ్పీ చైర్‌పర్సన్



కోవూరు : జడ్పీ హైస్కూల్‌ను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ

కోవూరు/బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 6: కోవూరు జడ్పీ హైస్కూలు, బుచ్చిరెడ్డిపాళెంలోని బెజవాడ బుజ్జమ్మ జడ్పీ బాలికోన్నత పాఠశాలలను జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ కన్నమనాయుడు సందర్శించారు. కోవూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రహరీగోడ నిర్మిస్తామని తెలిపారు. అలాగే మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాల్సిందిగా జడ్పీ సిబ్బందిని ఆదేశించామన్నారు. అలాగే, బుచ్చి పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.23.5 లక్షలు, బాంబే ప్రధానకేంద్రం, అమరావతి ఉపకేంద్రానికి చెందిన దివ్యాంగుల స్వచ్ఛంద సేవాసంస్థ నుంచి రూ.10లక్షలు సైన్స్‌ల్యాబ్‌కు మంజూరు చేసినట్టు తెలిపారు. ఆ అనుమతి పత్రాలను హెచ్‌ఎం సుజాతకు అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. వారి వెంట కోవూరు ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ శ్రీహరి, ఎంపీడీఓ శ్రీహరి, బుచ్చి ఎంపీడీఓ నరసింహారావు తదితరులు ఉన్నారు.

ఆశావర్కర్‌పై సర్పంచ్ వేధింపులు

- విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమం
- ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్

నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 6 : కలిగిరి మండలం రావులకొల్లు గ్రామంలో ఆశావర్కర్ విజయమ్మపై ఆ గ్రామ సర్పంచ్ వెంగమ నాయుడు వేధింపులను అరికట్టాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. నెల్లూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేరుల సమావేశంలో మాట్లాడారు. ఆరునెలల నుంచి ఆశా వర్కర్ విజయమ్మపై కక్ష పెంచుకున్న సర్పంచ్ తమకు అనుకూలమైన వారికి ఆశా ఉద్యోగం ఇప్పించాలన్న ఉద్దేశంతో వైద్యాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. దీనికి అనుగుణంగా గత నెల 28న విజయమ్మను విధుల నుంచి ఆగిపొమ్మని, పనిచేసిన కాలానికి కూడా జీతం పెట్టకుండా పీహెచ్‌సీ వైద్యాధికారి మెమో ఇచ్చారన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు స్పందించి విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కోశాధికారి పెంచలనర్సయ్య, మధుసూదన, మేరి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు సర్వం సిద్ధం

వినాయకచవితి శుభాకాంక్షలు

కందుకూరు : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మహీధరరెడ్డి, డాక్టరు శివరాం, ఎమ్మెల్సీలు మాధవరావు, శ్రీకాంత్, వైసీపీ నేత మధుసూదన్‌యాదవ్, టీడీపీ నేత ఇంటూరి రాజేష్ తదితరులు వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.



కందుకూరు : తరలిస్తున్న గణనాథుడి విగ్రహం



కావలి : ట్రంకురోడ్డులో వినాయక ప్రతిమలు



ఉదయగిరి రూరల్: పూజ సామగ్రిని కొనుగోలు



సంగం: వేడుకలకు టెంట్ ఏర్పాటు



కావలిటౌన్ : కోలాహలంగా విగ్రహాల కొనుగోలు

కందుకూరు, సెప్టెంబరు 6: గణనాథుని నవరాత్రి ఉత్సవాలకు వాడవాడలా ఏర్పాట్లు చేశారు. కందుకూరు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు శుక్రవారం సాయంత్రం కందుకూరు నుంచి వందలాది విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో తరలించారు. కందుకూరు పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే వాసవీ కల్యాణ మండపంతో పాటు పట్టణంలోని 25 ప్రాంతాల్లో, నియోజకవర్గంలోని దాదాపు ప్రతి గ్రామంలోనూ విగ్రహాలు కొలువుదీరుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పార్టీల వారీగా నిర్వహించేందుకు యువకులు ఏర్పాట్లు చేసి పార్టీ జెండాలతో అలంకరించిన వాహనాల్లోనే గణనాథుని ప్రతిమలను తీసుకుని వెళ్లడం విశేషం. కాగా పట్టణంలోని పెద్దబజారులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బోణాల చక్రవర్తి ఆధ్వర్యంలో సీఐ కె.వెంకటేశ్వరరావు పాల్గొని ఉచిత మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు డాక్టరు తస్నీరు మల్లికార్జునరావు, ఇస్కాల సురేంద్ర, మురారిశెట్టి సుధీర్, కొత్తూరి సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కావలి : వినాయక ప్రతిమలు, పూజాసామగ్రి దుకాణాలతో కావలి ట్రంకురోడ్డు కిటకిటలాడుతోంది. స్థానిక బ్రిడ్జి సెంటర్ నుంచి ఒంగోలు బస్టాండ్ వరకు ట్రంకురోడ్డుకు ఇరువైపులా పూజా సామగ్రి దుకాణాలు వెలశాయి. దీంతో వినాయకచవితి శోభ సంతరించుకుంది. ఉదయం జనసేన పార్టీ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మెన వెంకటసుబ్బయ్యలు రెండు వర్గాలుగా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.

కావలిటౌన్ : ముసునూరులోని దాదాపు 20 విగ్రహాల తయారీ, విక్రయాల కేంద్రాల వద్ద పట్టణ, గ్రామీణ ప్రాంతీయులు వినాయక విగ్రహాల కొనుగోలు, తరలింపుతో కోలాహలం నెలకొంది. నిర్వాహకులు ట్రాక్టర్లు, లారీలలో విగ్రహాలు తరలించారు.

అల్లూరు : వినాయక చవితి వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా చేపడుతున్నారు. ఇప్పటికే వీధి వీధికి వేదికలను ఏర్పాటు చేసి విగ్రహాలను తరలిస్తున్నారు. అల్లూరు బజా రు, పాతబస్టాండు సెంటరుల్లో గణపతి బొమ్మలు, పత్రులు విక్రయిస్తుండగా కొనుగోలు కొనుగోలు చేస్తున్నారు. మండ లంలోని నార్తుమోపూరులో ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలో విద్యార్థులు వినాయకుడి వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ ఖాజారహంతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.



అల్లూరు : వినాయకుడి వేషధారణలతో విద్యార్థులు

లింగసముద్రం : గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కొనుగోలు దారులతో సందడి నెకొంది. స్థానికంగా తయారు చేసిన విగ్రహాలనే కాకుండా కొన్ని గ్రామాల వారు కావలి, కందుకూరు పట్టణాల నుంచి కూడా విగ్రహాలు కొనుగోలు చేసి తరలించారు. మండలంలో ఏర్పాటు చేసే విగ్రహాలను రాళ్లపాడు ప్రాజెక్టు, ఉప్పుటేరు వద్ద నిమజ్జనం చేస్తారు.

కలిగిరి : మండలంలోని అన్ని గ్రామాల్లో విఘ్నేశ్వరుడు కొలువుదీరడానికి మండపాలు కొలువుదీరాయి. సమీప గ్రామాల నుంచి యువత ట్రాక్టర్లు, ఆటోలలో వచ్చి తాము కొనుగోల ుచేసిన గణనాథుని విగ్రహాలను తీసుకెళ్లారు. వినాయచవితి పూజా సామగ్రి, పత్రిని పట్టణంలోని పలు ప్రాంతాలలో అమ్మకాలకు సిద్ధంగా ఉంచడంతో సందడి వాతావరణం నెలకొంది.

బిట్రగుంట : బోగోలు మండలంలో వినాయక చవితి ఏర్పాట్లు జరిగాయి. గణపతి ప్రతిమలు, మట్టిబొమ్మలు, పూజా సామగ్రి దుకాణాలు వెలశాయి. విద్యుత్ దీప అలంకరణలతో వినాయక ఆలయాలు ముస్తాబయ్యాయి. ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పందిళ్లు వేశారు.

ఆత్మకూరు/సంగం/ఉదయగిరి రూరల్ : ఆత్మకూరు, సంగం, ఉదయగిరి మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, యువత సన్నద్ధం అవుతున్నారు. చిన్నా, పెద్దా అనే బేధం లేకుండా.. పట్టణం, గ్రామం అనే తేడా తెలియకుండా చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు వారి స్థాయిని బట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మహిళలు కూడా ప్రతి ఇంటి వద్ద ప్రతిష్టించేందుకు మట్టి వినాయక విగ్రహాలను కొనుగోలు చేశారు. శుక్రవారం పట్టణంలో కొనుగోలుకు ఉంచిన విగ్రహాలను వాహనాల్లో వారి గ్రామాల్లోని మండపాలకు తరలించారు. ఈ పూజ సామగ్రి, ఇతర పూజ వస్తువులు అమ్మకానికి ప్రధాన సెంటర్లలో ఏర్పాటు చేయడంతో వాటిని తీసుకునేందుకు జనాలు తరలిరావడంతో పండుగ వాతావరణం మొద లైంది.

గణపతి నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



అలగాయపాలెం బీచ్‌లో పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

ఉలవపాడు : వినాయక చవితి పండుగ సందర్భంగా సముద్ర తీర ప్రాంతంలో గణపతి విగ్రహాల నిమజ్జనానికి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కందుకూరు డీఎస్పీ ఏ శ్రీనివాస్ చెప్పారు. కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు, గుడ్లూరు సీఐ మంగారావు, స్థానిక ఎస్సై అంకమ్మతో కలిసి శుక్రవారం మండలంలోని అలగాయపాలెం, రామాయపట్నం బీచ్‌లను ఆయన పరిశీలించారు. ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం అలగాయపాలెం, రామాయపట్నం బీచ్‌లకు తరలిస్తారని చెప్పారు. మద్యం మత్తులో వినాయక నిమజ్జనం చేసేందుకు ప్రయత్నించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని నిర్వాహకులకు సూచించారు.

చెరువులకు 'సోమశిల' జలాలు



కొత్తూరు వాగులో పారుతున్న సోమశిల జలాలు

బిట్రగుంట, సెప్టెంబరు 6: బోగోలు మండలంలోని కడనూతల, కోవూరుపల్లి చెరువులు పూర్తిగా ఎండిపోయి మూగజీవులు తాగేందుకు నీరు లేక అవస్థలు పడుతుండటంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కృషితో శుక్రవారం చెరువులకు సోమశిల నీరు చేరింది. దీంతో ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విగ్రహాల ఏర్పాటుకు రూ.5 లక్షల విరాళం

వరికుంటపాడు, సెప్టెంబరు 6: వినాయకచవితిని పురస్కరించుకొని శుక్రవారం నారసింహాపురం టీడీపీ మాజీ మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య తనవంతు దాతృత్వం ప్రకటించాడు. 24పంచాయతీల పరిధిలో విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ఒక్కొక్కరికి రూ.5వేలు, రెండు కిలోల లడ్డూలను చొప్పున రూ.5లక్షలు అందజేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, నియోజవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయం సాధిస్తే ఈ మొక్కు తీరుస్తానని అనుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో నాయకులు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, శ్రీకాంత్‌యాదవ్, ముజ్జె లక్ష్మీనారాయణ, నాదిండ్ల రాజేంద్ర, పోకా మహేష్, నూనె ప్రసాద్ పాల్గొన్నారు.



నగదు, లడ్డూను అందజేస్తున్న యర్రా చిన్నబ్రహ్మయ్య

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

దగదర్తి (బిట్రగుంట): దామవరంలోని బీఎంఆర్ ట్రస్ట్ డైరెక్టర్ దొడ్ల వేణుగోపాల్‌రెడ్డి, బీఎంఆర్ ఫీడ్, ప్రాసెస్ ప్లాంట్ సభ్యులు కలసి నిత్యావసర వస్తువులను ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు. కార్యక్రమంలో బీఎంఆర్ గ్రూప్ ఏజీఎం వీరాస్వామి, డీజీఎం శంకర్‌నారాయణరావు, బ్రహ్మానందరెడ్డి, కిశోర్, మొహిద్దీన్, వినోద్, శేషాద్రియాదవ్ పాల్గొన్నారు.

కొండాపురం: సాయిపేటలో సామాజిక కార్యకర్త భీమిరెడ్డి అరుణ, గంటా శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాల సేకరించారు. మూడురోజులు అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి వస్తు, నగదు రూపంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తాటికొండ నవీన్, షేక్ మాబాషా, బాసం మాధవ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

సంగం, సెప్టెంబరు 6: స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు సీహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట రెడ్డి, మండలస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతలు మోహన్‌రావు, కొండారెడ్డి, పద్మావతి, ప్రభాకర్‌శర్మ, మేరీమంజులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు జానికీరాం, మల్లయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేయాలి

ఆత్మకూరు : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందజేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని వందూరుగుంట-2 అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాల సదస్సులో ఆమె పాల్గొన్నారు. సిబ్బంది విధులపై పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎండీ గుల్జార్‌బేగం, ఆశావర్కరు సుజాత ఉన్నారు.

పేట దర్గాలో కలెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు

ఏఎస్ పేట, సెప్టెంబరు 6: హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ దర్గాలో శుక్రవారం కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల సమాధులపై పూలు, గలేపాలు ఏర్పాటు చేశారు. దర్గా పరిసరాలను పరిశీలించి భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట దర్గా ఈవో మహమ్మద్ హఠాసేన్ ఉన్నారు. ఈ సందర్భంగా మండల సచివాలయ సిబ్బంది వరద బాధితులకు సహాయార్థం రూ.10వేల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు.

14న మెగా లోక్‌అదాలత్

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 6: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఈ నెల 14న నిర్వహించే మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఉదయగిరి సీఐ ఎస్.వెంకట్రావు, ఎస్ఐ కె.ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. సర్కిల్ పరిధిలోని మండలాల్లో 500 కేసుల్లో.. రాజీఅయ్యే కేసులను 200లను గుర్తించామన్నారు. ఇరువురి అంగీకారంతో వారు ఆయా పోలీస్‌స్టేషన్లను సంప్రదించాలన్నారు.

అప్రాన్ పనులు వేగవంతం చేయాలి

అనంతసాగరం, సెప్టెంబరు 6: సోమశిల జలాశయం వద్ద చేస్తున్న అప్రాన్ పనులు వేగవంతం చేయాలని సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా నాయకులు చంద్రరాజగోపాల్, మూలి వెంగయ్యతో పాటు పలువురు సోమశిల జలాశయాన్ని సందర్శించారు. అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పుల్లయ్య, లక్ష్మీపతి, గురునాధం, అన్వర్‌బాష పాల్గొన్నారు.

రెండు ఆలయాల్లో చోరీ

అనంతసాగరం, సెప్టెంబరు 6: పాతదేవరాయపల్లిలో ఒకే ఆవరణలో ఉన్న తుమ్మాలమ్మ, పోలేరమ్మ ఆలయాల్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండీలను ఎత్తుకెళ్లి నగదు తీసుకుని వాటిని బయట పడేసి వెళ్లారు. ఆలయంలో చోరీ జరగడం ఇది రెండోసారి కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

బీజేపీతోనే సుపరిపాలన : కందుకూరి

కావలిటౌన్, సెప్టెంబరు 6: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని పార్టీ రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన విలేకర్ల సమాశంలో మాట్లాడుతూ ఆరేళ్లకోసారి జరిగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీవీసీ సత్యం, బ్రహ్మానందం, మురళి పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీలదే.. మండపాల నిర్వహణ

● సీఐ వేమారెడ్డి

చేజర్ల, సెప్టెంబరు 6: వినాయక చవితి మండపాల నిర్వహణ బాధ్యత ఉత్సవ కమిటీ సభ్యులదే అని అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని సీఐ వేమారెడ్డి తెలిపారు. పండుగ పూర్తి అయ్యేవరకు ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా చిన్న సమస్య చోటు చేసుకున్నా ఆ కమిటీలదే నైతిక బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గణనాథుడి దర్శనార్థం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్దకు మద్యం మత్తులో ఉన్న వారిని రానీకుండా చూసుకోవాలని, ఒక వేళ ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పరిశీలన

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), సెప్టెంబరు 6: దుత్తలూరు సెంటర్‌లో వెళ్లిన 167-బీజీ జాతీయ రహదారి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శుక్రవారం హైవే, రెవెన్యూ అధికారులతో కలిసి తహసీల్దారు నాగరాజు పరిశీలించారు. రోడ్డు విస్తరణలో భవనాలు, స్థలాలు కోల్పోయిన వారు అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇంకా పరిహారం అందని వారు ఉంటే వివరాలు అందజేయాలని పేర్కొన్నారు. రహదారి నిర్మాణంలో ఎలాంటి సమస్య ఉన్నా తెలియజేస్తే కావలి ఆర్డీవోకు నివేదికలు పంపుతామన్నారు.

కోదండరాముడికి ప్రత్యేక పూజలు

కలిగిరి, సెప్టెంబరు 6: చంద్రారెడ్డిపాలెంలో నూతనంగా నిర్మించిన హనుమత్ లక్ష్మణ సీతా సమేత కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం 16 రోజుల పండుగ నిర్వహించారు. వేదపండితులు నారాయణం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహిం చా రు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పశువైద్యాధికారి బాధ్యతల స్వీకరణ

కలిగిరి, సెప్టెంబరు 6: ఏడాది కాలంగా పెదకొండూరు పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న వైద్యాధికారి పోస్టును ఎట్టకేలకు భర్తీ చేశారు. వెంకటగిరి నియోజకవర్గం లింగసముద్రం పశువైద్యశాల వైద్యాధికారి లక్ష్మీప్రసాద్ బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఉపాధి పనులపై గ్రామసభలు

కొండాపురం, సెప్టెంబరు 6: మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులపై ఈ నెల 1వ తేదీ నుంచి సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం కొమ్మి, ఇస్కదామెర్ల, భీమవరప్పాడులో గ్రామసభలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో పనిచేయనివారికి కూలి చెల్లించడం, కొలతల్లో వ్యత్యాసాలు గుర్తించామని ఎస్‌ఆర్‌పీ నీలకంఠం తెలిపారు. అన్ని వివరాలు నమోదుచేసి ఈ నెల 12న మండలకేంద్రంలో జరగనున్న బహిరంగ విచారణలో ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం చింతలదీవిలో గ్రామసభ జరగాల్సి ఉండగా పనుల్లో జరిగిన అవకతవకలు జరిగాయని ఆధారాలు అందచేస్తామని సర్పంచు గ్రామసభను వాయిదావేసి మళ్లీ జరిపించాలని కోరడంతో వాయిదాపడింది. కార్యక్రమంలో సర్పంచు వీ.ఈశ్వరమ్మ, ఏపీవో చెంచయ్య, కార్యదర్శి ప్రదీప్, ఉపసర్పంచు మాల్యాద్రినాయుడు పాల్గొన్నారు.



కూలీలను విచారిస్తున్న అధికారులు

పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కావలి టౌన్, సెప్టెంబరు 6: పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అడవిరాజుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక ఆహార వారోత్సవాలు నిర్వహించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి టానిక్‌లు అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుహాసినీ, మహిళా పోలీస్ సుప్రియ, ఏఎన్‌ఎం పద్మజ పాల్గొన్నారు.

అల్లూరు: పురిణి దళితవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కావలి సీడీపీవో కె.సౌజన్య, సూపర్‌వైజర్ రాజేశ్వరి, టీడీపీ నేత సురేంద్ర, అంగన్‌వాడీలు త్రివేణి, రజిని పాల్గొన్నారు.

సాగరం మాజీ ఎంపీపీ మృతి

అనంతసాగరం, సెప్టెంబరు 6: టీడీపీ మండల సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ మునగపాటి సుబ్బరాజు (50) శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చెన్నైలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక పోయారు. ఆ యన సతీమణి మునపాటి సునీత టీడీపీ మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మయ్యనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి అంజనేయరెడ్డి, గిరినాయుడు, ఊరిబిండి ప్రభాకరరెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, సడ్డా రవీంద్రారెడ్డిలు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేయాలి

ఏఎస్ పేట, సెప్టెంబరు 6: చెత్త సంపద కేంద్రాలను అక్టోబరు 2వ తేదీ నాటికి అభివృద్ధి చేయాలని ఎంపీపీ పద్మజారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహంచిన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, పీఆర్ ఏఈ ఖాదర్ బాషా, ఇరిగేషన్ అధికారులు మంజుల, నాగ, వినుత పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), సెప్టెంబరు 6: మండల ఎస్ఐ ఆదిలక్ష్మిని శుక్రవారం టీడీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు మర్యాద పూర్వకంగా కలిసి సన్మా నించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తులసీరాం పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

వింజమూరు: మండల ఎంఆర్సీకి విశ్రాంత ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలచెన్నయ్య, ఎంఆర్సీకి బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈవో మధుసూదనరెడ్డి, చెంచలబాబు, డీపీ నర్సింహులు ఉన్నారు.

నెల్లూరు సిటీ, రూరల్
కోవూరు, సర్వేపల్లి

హమాలీల మహాసభలు ప్రారంభం

కోవూరు, సెప్టెంబరు 6: పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కల్యాణ మండపంలో రైల్వే గూడ్స్‌షెడ్ హమాలీల మహాసభలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అరుణ పతాకాన్ని సీపీఎం నెల్లూరు నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఎగురవేశారు.

మట్టి వినాయకులను పూజించాలి

వెంకటాచలం, సెప్టెంబరు 6: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేసుకోవడం ద్వారా పర్యా వరణాన్ని పరిరక్షించుకోవచ్చని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ డాక్టర్ సారంగం విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సేవా పథకం, జనతా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మట్టి వినా యకుడి విగ్రహాలను వర్సిటీ సిబ్బందికి ఆయన పంపిణీ చేశారు. కార్య క్రమంలో జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దాసరి ప్రసాద్, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, తదితరులున్నారు. అలాగే చవట పాళెం పంచాయతీ ఎర్రగుంట, వెంకటాచలం పంచాయతీ ఇందిరమ్మ కాలనీల్లో రీడ్స్ ఆధ్వర్యంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహ కారంతో మట్టి వినాయక బొమ్మలు పంపిణీ చేశారు.

● **బుచ్చిరెడ్డిపాళెం:** నగర పంచాతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచనల మేరకు పారిశుధ్య కార్మికులకు సిబ్బంది శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

తోటపల్లిగూడూరు: మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యా వరణాన్ని కాపాడాలని సైన్స్ ఉపాధ్యాయుడు ఫణికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నపల్లిపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రసాద్, పీఈటీ నాగరాజు, రమణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 6: విజయవాడ వరద బాధితు లను ఆదుకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం బుచ్చిరెడ్డిపా ళెంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల నుంచి విరాళాలు సేక రించారు. ముందుగా వారు సీపీఎం కార్యాలయం నుంచి చెన్నూరు రో డ్డులో, జాతీయ రహదారిలో ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. సీఐటీయూ మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, సీపీఎం పట్ట ణ కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంటలో వెలగని వీధి దీపాలు

● **మహిళల నిరసన**

వెంకటాచలం, సెప్టెంబరు 6: మండలంలోని చవటపాళెం పం చాయతీ ఎర్రగుంటలో వీధి దీపాలు వెలగకపోవడంతో శుక్రవారం రాత్రి మహిళలు నిరసన వ్యక్తంచేశారు. పలుమార్లు పంచాయతీ కార్య దర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వీధి దీపాలకు మరమ్మతు లు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సూరాయపాలెం ఇసుక రీచ్ పరిశీలన

పొదలకూరు, సెప్టెంబరు 6: సూరాయపాలెం ఇసుకరీచ్‌ను మం డల తహసీల్దారు ఎం సారంగపాణి శుక్రవారం పరిశీలించారు. ఈ రీచ్ లో ఇసుకను వెలికితీసి యార్డ్‌లో సిద్ధంగా ఉంచడానికి ప్రభుత్వం అను మతి ఇవ్వడంతో ఇందుకు వీలుగా పిచ్చిమొక్కలను తొలగించారు. రీచ్ కు సమీపంలోని 2.5 ఎకరాల స్థలంలో యార్డ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీహరి, సర్వే యర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు రోజాకు లేదు

వెంకటాచలం: ఎన్డీఏ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మాజీ మంత్రి ఆర్‌కే రోజాకు లేదని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యా లయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వేల కోట్ల రుపాయలు దోచుకున్న రోజా వరద బాధితులకు సహాయం చేయడం మాని సీ ఎం, డిప్యూటీ సీఎంలపై అ ర్థరహిత విమ ర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఆస్తోటి రవి కుమార్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, రామిరెడ్డి, తదితరులున్నారు.

In the court of the MACT Ist Addl. District Judge Anantapuramu.
I.A.10/2024. IA 11/2024 in M.V.O.P. 71/2017

Between :
Pendluri Arunamma and Others
--Petitioners/Petitioners
And
Shaik Babjan and Others
---Respondents/Respondents

Notice to Respondent No:2

R2.:K.Suryanarayana Reddy S/o Balaram Reddy. R/of D.No:1-31, Gulimcherla Village sydapuram Mandal, Nellore District.

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 30-09-2024వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా అక్షేపణలు తెలుపుకొనవలెను, లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

" కోర్టువారి ఉత్తర్వుల మేరకు"

R.Jayarami Reddy,
Advocate, Anantapuramu
Cell:9440732395

జర్నలిస్టులకు సన్మానం

బుచ్చిరెడ్డిపాళెం: జర్నలి స్టుల దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ అధ్వర్యంలో పలువురు జర్నలిస్టులను సత్కరించారు. కార్యక్రమంలో ఛార్టెడ్ ప్రెసిడెంట్ తిరుమూరి రాధాకృష్ణయ్య, క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు, సెక్రటరీ మాలేపాటి రవికు మార్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
నెల్లూరు శాఖ, గాంధీ విగ్రహం సమీపాన, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్, నెల్లూరు-524001

అనుబంధం-IV-A (రూల్ 8(6) నిబంధన చూడగలరు)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇండియన్ బ్యాంక్ అధీకృత అధికారి, నెల్లూరు శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్మాణాత్మక (వాస్తవిక) స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జ్ చేయబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తి **రుణగ్రహీత: శ్రీమతి కొడవలూరు రజనీరెడ్డి భర్త కె. ధనంజయ రెడ్డి,** ఫ్లాట్ నం.501, క్రీసెంట్ అపార్ట్‌మెంట్, 5వ అంతస్తు, శాంతినగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003; **హామీదారు: శ్రీ కొడూరు సుధీర్ రెడ్డి తండ్రి కె. చంద్రశేఖర్ రెడ్డి,** ఫ్లాట్ నం.501, క్రీసెంట్ అపార్ట్‌మెంట్, 5వ అంతస్తు, శాంతినగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003 వారి నుండి ఇండియన్ బ్యాంక్, నెల్లూరు శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి **04.09.2024 నాటికి మొత్తం రూ.46,10,164/- (రూపాయలు నలభై ఆరు లక్షల పది వేల నూట అరవై నాలుగు మాత్రమే)** రాబట్టుకోవడానికి ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏముంటే అదే ప్రాతిపదికన **25.09.2024**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ఇ-వేలం విధానంలో అమ్మకానికి తీసుకురాబడినట్టి ఉద్దేశించబడిన ఆస్తి నిర్దిష్ట వివరాలు దిగువ తెలియజేయబడినవి:

ఆస్తి సవివరమైన వివరణ: శ్రీమతి కొడవలూరు రజనీ రెడ్డి భర్త కె. ధనంజయ రెడ్డికి చెందిన నెల్లూరు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని సర్వే నం.1576/645లోని నెల్లూరు బిట్-1 ఏరియా-భూమి వద్దగల డి.ఆర్. హోటల్స్ & రిసార్ట్స్ పరిధిలో ఉన్న కమర్షియల్ భవనం షాప్ మరియు దాని కరెస్పాండింగ్ సీఏఎస్ నం.464, ప్రస్తుతం డి.నం.23, వీఆర్‌సీ సెంటర్ నుండి ఆర్టీసి బస్టాండ్ మధ్యలో, పాత మద్రాస్ బస్టాండ్ ఏరియా గుంటూరు రోడ్డులోని పశ్చిమం వైపు వరుస - విస్తీర్ణం 487 అంకణములు మరియు 52 చ.అ. సైట్‌లో ఇండివిద్యువల్ విస్తీర్ణం 2.22 అంకణములు లేదా 17.76 చ.గజాల విస్తీర్ణం గల సైట్ మరియు దాని కరెస్పాండింగ్ పైన తెలిపిన సైట్‌లో డి.ఆర్. సెంట్రల్ మాల్ మొదటి అంతస్తులో 681 చ.అ. షాప్ రూమ్ నిర్మించబడుచున్నది మరియు అందులో డి.ఆర్. సెంట్రల్ మాల్ - పాత నం.983 ప్రస్తుత డి.నం.985, అసెస్‌మెంట్ నం.1031030267తో మరియు సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం గుంటూరు రోడ్డు: కొంత విస్తీర్ణం రావుల శ్రీనివాస రావుకు చెందిన రావుల ఆర్కేడ్ కాంప్లెక్స్ సరిహద్దు గోడ, **దక్షిణం:** కొంత విస్తీర్ణం రావుల శ్రీనివాస రావుకు చెందిన రావుల ఆర్కేడ్ కాంప్లెక్స్ సరిహద్దు గోడ, కొంత విస్తీర్ణం రామిరెడ్డి కాలువ, **పశ్చిమం:** సీటిపారుదల కాలువ, **ఉత్తరం:** కొంత విస్తీర్ణం సూర్యా బార్ & రెస్టారెంట్, కొంత విస్తీర్ణం ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ మరియు కొంత విస్తీర్ణం భవాని లాడ్జ్, మొత్తం విస్తీర్ణం 487 అంకణములు మరియు 52 చ.అ. సైట్. అందులో 2.22 అంకణములు లేదా 17.76 చ.గజాల అవిభాజ్య సైట్ మరియు దాని కరెస్పాండింగ్ పైన తెలిపిన సైట్‌లో డి.ఆర్. సెంట్రల్ మాల్ మొదటి అంతస్తులో 681 చ.అ. షాప్ రూమ్ నిర్మించబడుచున్నది. సరిహద్దులు: తూర్పు: మెట్ల ప్రాంతం, దక్షిణం: ఖాళీ, పశ్చిమం: మెసర్స్ డి.ఆర్. హోటల్స్ మరియు రిసార్ట్స్‌కు చెందిన షాప్, ఉత్తరం: లిఫ్ట్ లాబీ.

ఆస్తిపై ఏవేని తాకట్టు రుణభారాలు: లేవు	
రిజర్వు ధర: రూ. **30,39,000/-**	బయానా మొత్తం: రూ. **3,03,900/-**
బిడ్ పెంపుదల మొత్తం: రూ. **20,000/-**	ఆస్తి ఐడి నం: **IDIB6505862377A**
ఇ-వేలం తేది మరియు సమయం: 25.09.2024 ఉ.11 గం. నుండి సా.5 గం.	

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ పి.ఎస్.బి. అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (**https://www.ebkray.in**) దర్శించవలసిందిగా సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం సంప్రదించండి: 8291220220. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం మరియు బయానా స్టేటస్ కోసం **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించి ఏవేని స్పష్టీకరణల కోసం సంప్రదించండి: పి.ఎస్.బి. అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, **సంప్రదించు నం: 8291220220**

https://www.ebkray.in వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతికే సమయంలో పైన తెలిపిన ఆస్తి ఐడి నంబరును ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడమైనది.

తేది: 05.09.2024, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్



మూలస్థానేశ్వరాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట/సాంస్కృతికం), సెప్టెంబరు 6: జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నాయకులు మట్టి గణనాథుల విగ్రహాలను పంపిణీ చేశారు. నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, వై రవి, కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్, మహేష్, చంటి పాల్గొన్నారు.

● మూలస్థానేశ్వరాలయంలో ఆలయ మాజీ ఛైర్మన్ ఆల్తూరు గిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాలను భక్తులకు అందజే శారు. దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జే శ్రీని వాసరావు పాల్గొన్నారు.

● ది నెల్లూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘం, కన్యకాపరమేశ్వరి ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ జరిగింది. విగ్రహంతో పాటు వినాయక వ్రతకల్పం పుస్తకాలను కూడా అంద జేశారు.

● బాలభవన్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో కేబీఆర్ స్కూల్ లో పిల్లలతో మట్టి విగ్రహాలు తయారీ శిక్షణ ఇచ్చారు. బాలభవన్ డైరె క్టర్ సుభ ద్రాదేవి, కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీపై మురిగిపూడి ట్రస్ట్ శిక్షణ ఇచ్చింది. ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్, ఉపా ధ్యాయులు పర్యవేక్షించారు.

● అరవిందనగర్‌లోని మహాలక్ష్మీ ఆలయం వద్ద మట్టి విగ్రహాల పంపిణీ జరిగింది. వివేకానంద వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, దొరస్వామి, రఘురామిరెడ్డి, శ్రీనివాసులు, అనిల్, తదిత రులు పాల్గొన్నారు.

● ట్రంకురోడ్డు శివాజీ సెంటర్‌లో శుక్రవారం రాత్రి భారీ గణేష్ విగ్ర హాన్ని ఏర్పాటు చేశారు. శనివారం 10.30గంటలకు గణేష్ పూజ జరు గుతుందని, భక్తులందరూ తరలి రావాలని ఉత్సవ నిర్వాహకులు పీ సురేంద్రరెడ్డి, కేవీ సుబ్రహ్మణ్యం కోరారు.

● మాగుంట లే అవుట్ బెజవాడ గోపాల్‌రెడ్డి విగ్రహం వద్ద లంబోదర సెంటర్‌లో వినా యక చవితి వేడుకలను విజయవంతం చేయాలని కార్పొరేటర్ నూకరాజు మదన్‌కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తంజావూరు సెట్టింగ్‌తో మండపాన్ని, గరు డ వాహనంపై చతుర్భుజ లంబోదరుడ్ని ఏర్పాటు చేశామని చెప్పా రు. కార్యక్రమంలో దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, మాలకొండారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

● గణేష్ చతుర్థి పండుగను జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో వర్ధిల్లాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారా యణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు పండుగ శుభా కాంక్షలు తెలిపారు.

గణపతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నెల్లూరు(సాంస్కృతికం): వప్పులవీధిలోని సిద్ధి విఘ్నేశ్వరాలయం లో శుక్రవారం గౌరీ పూజతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమ య్యా యి. ఉదయం నదీతీర్థ సంగ్రహణం, అభిషేకాలు, పూజలు జరిగాయి. సాయంత్రం అంకురార్పణ, స్వామివారి పట్టాభిషేకం, నగరోత్సవం వైభ వంగా జరిగాయి.

విశ్వసాయి పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్

నెల్లూరు (విద్య), సెప్టెంబరు 6 : నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీ పంలో ఉన్న విశ్వసాయి పాఠశాలలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆటస్థలం, పార్కింగ్ ప్రాంతాలను విద్యార్థులు శుభ్ర పరిచి అటవీశాఖ అందించిన మొక్కలు నాటారు. అనంతరం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బంకమట్టితో వినాయక ప్రతిమలు తయారు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ కృష్ణమోహన్, డీన్ రఘురాం, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

● సరస్వతినగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో శుక్రవారం ముందస్తు వినాయక చవితి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు పర్యా వరణ సహిత వినాయకుడి విగ్రహాలను తయారుచేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జీఎం రామ్మూర్తి నాయుడు, మేనేజర్ అజయ్‌సింగ్ పాల్గొన్నారు.

అమ్మపేరుతో ఓ మొక్క నాటుదాం

నెల్లూరు (విద్య), సెప్టెంబరు 6 : 10వ ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ కేడెట్లు శుక్రవారం అమ్మపేరుతో ఓ మొక్క నాటుదాం అనే కార్యక్రమం నిర్వహించారు. కేఎన్ఆర్ పాఠశాల నుంచి కరెంట్ ఆఫీస్ సెంటర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. చెట్ల ప్రాధాన్యతను తెలి యచేస్తూ ఫ్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. సమీపంలోని నగరపాలక సంస్థ పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసో సియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, కేఎన్ఆర్ పాఠ శాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కొండూరు రవీంద్రయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 6 : కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని హరిత వృద్ధాశ్రమానికి నిత్యావసర సరకు లను వితరణ చేశారు. పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణు గోపాల్, రూడ్స్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడే మూలం

● **డాక్టర్ బిందు మీనన్**

నెల్లూరు (లీగల్), సెప్టెం బరు 6 : నేటి సమాజంలో వ్యాధులు ప్రబలి మానవ జీవి తం దుర్భరం కావడానికి ప్రధాన కారణం మానసిక ఒత్తిడేనని ప్రముఖ న్యూరాలజిస్ట్, అపోలో ఆసుపత్రి న్యూరాలజీ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ బిందుమీనన్ అన్నారు. శుక్రవారం ఆమె నెల్లూరు బార్ అసోసియేషన్‌లో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ తదితర వ్యాధుల గురించి న్యాయవాదులకు వివరించారు. ఒకప్పుడు ఇంటి భోజనానికి ప్రాధాన్యతనిస్తే, నేడు హోటల్ భోజనానికి ప్రాధాన్యత ఇస్తు న్నారని, అవేమో రుచిగానే ఉంటాయిగానీ రోగాలను కూడా తెచ్చి పెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ ఉమామహేశ్వర్ రెడ్డి, ఎం సుందరయ్య యాదవ్, న్యాయవాదులు పాల్గొన్నారు.



కాణిపాక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



ఐరాల(కాణిపాకం), సెప్టెంబర్ 6 : కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. శనివారం నుంచి 21 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో గురుప్రసాద్ తెలిపారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను, పుష్కరిణిని ముస్తాబు చేశారు. విద్యుద్దీపాలు, వివిధ దేవతామూర్తుల లైటింగ్ ఆర్చిలతో కాణిపాక క్షేత్రం వెలుగులీనుతోంది. అన్ని ఆలయాలను వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రధాన ఆలయంలో పందిరి ఏర్పాటు కోసం తొలిగుంజకు పూజలు చేసి అధికారులు నాటారు. లడ్డూ రుచి విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు పోటులో లడ్డూల నాణ్యతను ఈవో పరిశీలించారు. లడ్డూ విక్రయ కేంద్రాలు, పడితరం స్టోర్స్, అన్నదాన సత్రం, కల్యాణకట్టను తనిఖీ చేశారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఊరూవాడా చవితి సందడి

వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. మండపాల నిర్మాణంతో పాటు, వినాయక విగ్రహాల తరలింపులో శుక్రవారం యువత నిమగ్నమైతే, పెద్దలంతా పండుగకు కావాల్సిన సంబారాలను సమకూర్చుకోవడంలో మునిగితేలారు.పట్టణాల్లో ఏ రోడ్డు చూసినా రెండువైపులా వినాయక ప్రతిమలతో, పూజా వస్తువులతో నిండిపోయాయి. తోపుడు బళ్లమీదా, ఫుట్‌పాత్‌లపై వెలగ, జామ, యాపిల్, కమలా, సీతాఫలం, అరటి వంటి పండ్ల దుకాణాలు వెలిశాయి. కాగితపు గొడుగులు, అరటి పిలకలు, ఇతర పూజా ద్రవ్యాల కొనుగోళ్లు కూడా బాగా సాగాయి.మరోవైపు వాడవాడలా వినాయక మండపాలను ఉత్సవాల కోసం సిద్ధం చేశారు. ముసుగులు వేసిన భారీ వినాయక విగ్రహాలు ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఆయా మండపాలకు తరలాయి. మండపాల వద్ద విద్యుత్తు, బారికేడ్లు ఇతర ఏర్పాట్ల హడావిడిలో యువత మునిగితేలింది.

తిరుపతి ఆర్టీవోగా మురళీమోహన్

తిరుపతి(రవాణా), సెప్టెంబరు 6 : తిరుపతి,గూడూరు ఆర్టీవోలుగా కె.మురళీ మోహన్, డీఎస్.కృష్ణకిశోర్ నియమితులయ్యారు. నెల్లూరు జిల్లా రవాణా శాఖలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వీరికి ఆర్టీవోలుగా పదోన్నతి కల్పించి, బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

కోతులను తరిమే మంకీ గన్

పంట పొలాలు..ఇళ్ల వద్ద కోతుల బెడద ఉందా?అలాంటి వారి కోసం ఈ మంకీ గన్‌ను చిత్తూరు జిల్లా పలమనేరులో రూ.150 చొప్పున అమ్ముతున్నారు. మహారాష్ట్రలోని జులేగావ్‌కు చెందిన సాగర్ అనే యువకుడు వీటిని విక్రయిస్తున్నాడు. ఈ గన్ పేల్చడం వల్ల వచ్చే శబ్దానికి కోతులు పరుగులు పెడుతున్నాయి. ఈ మంకీ గన్‌కు గ్యాస్ వెల్డింగ్ షాపుల్లో వినియోగించే కార్బయిడ్ రాయిని వాడాలి. అడుగు పొడవున్న 3 అంగుళాల పైపుతో ఈ గన్‌ను తయారు చేశారు. వెనుక వైపు గ్యాస్ లైటర్ ఏర్పాటు చేసివుంది. పైపు మధ్యలో ఒక రంధ్రంలోకి కార్బయిడ్ రాయి వేసి.. దానిపై నీటి చుక్కలు వేసి ఆ రంధ్రాన్ని పైపుకు ఏర్పాటు చేసిన మరో పైపుతో మూసి వేయాలి. కోతులున్న వైపు గన్ పెట్టి.. పైపు వెనుక వైపు ఏర్పాటుచేసిన గ్యాస్ లైటర్‌ను నొక్కగానే పెద్ద శబ్దం రావడంతో పాటు పైపు ముందు భాగంనుంచి తపాకీ నుంచి వచ్చే ఫైర్ కనిపిస్తుంది. ఈ శబ్దానికి చెట్లపై నుంచి కోతులు దూకి పరుగులు తీస్తాయి.

\- పలమనేరు



ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

గూడూరు, సెప్టెంబరు 6: పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంబేడ్కర్‌నగర్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారీ వాహనాలు శాంతినగర్ అండర్ బ్రిడ్జి ద్వారా పట్టణం లోని రాకపోకలు సాగించడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందన్నారు. భారీ వాహనాలను అంబేడ్కర్‌నగర్ అండర్‌బ్రిడ్జి ద్వారా రాకపోకలు సాగిస్తే సమస్యను పరిష్కరించవచ్చునన్నారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

30 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 9 : నాయుడుపేట-విన్నమాల జాతీయ రహదారి సమీపంలో తరలిస్తున్న 30 టన్నుల రేషన్ బియ్యాన్ని అర్బన్ సీఐ బాబి స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం నుంచి చెన్నైకు లారీలో 30 టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ రేషన్ బియ్యాన్ని ఓ బ్రాండ్ పేరుతో ముద్రించిన గోనుసంచుల్లో అనుమానం రాకుండా తరలిస్తుండటంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం సుమారు 6లక్షలు విలువ చేస్తుందని తెలిపారు. కేసు నమోదుచేసి లారీని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 6 : నాయుడుపేట-బిరదవాడ జాతీయ రహదారి సమీపంలో మోటారు సైకిల్‌ను లారీ ఢీకొన్న ఘటనలో మోటారు సైకిలిస్టు హర్ష (21) మృతిచెందాడు. బిరదవాడ గ్రామానికి చెందిన హర్ష పట్టణంలో పనులు ముగించుకొని శుక్రవారం రాత్రి ఇంటికి బయలుదేరాడు. బిరదవాడ సమీపంలోకి రాగానే బస్సు ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హర్ష అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ, ప్రైవేటు బస్సు ఢీ



తడ, సెప్టెంబరు 6 : చెన్నై నుంచి హైదరాబాదుకు గురువారం రాత్రి బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మార్గ మధ్యలో కాదలూరు జాతీయ రహదారి వంతెన వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి ఆ లారీని ఢీకొంది. దాంతో అదుపుతప్పిన బస్సు వంతెన రక్షణ గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందుభాగం దెబ్బతింది. అదృష్టవశాత్తు బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. వెంటనే వారిని మరొక బస్సులో హైదరాబాదుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కర్మాగారం ఎదుట మహిళా కార్మికుల నిరసన

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 6 : నాయుడుపేట-మేనకూరు సెజ్‌లోని ఓ కర్మాగారం ఎదుట మహిళా కార్మికులు శుక్రవారం నిరసన తెలియజేశారు. కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులను ఉన్నఫళంగా ఉద్యోగాలకు రాజీనామా చేయమని చెప్పడం సబబుకాదన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా కార్మికులు నిరసన తెలియజేశారు.

వరద బాధితులకు వైద్యుల వితరణ

వెంకటగిరి, సెప్టెంబరు 6 : వరద బాధితుల సహాయార్థం స్థానిక వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు వైద్యులందరూ కలిసి లక్ష రూపాయల నగదును శుక్రవారం ఎమ్మెల్యే రామకృష్ణ సమక్షంలో వరద బాధితుల సహాయ నిధికి పంపించారు. అదేవిదంగా విశ్రాంతి ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం రూ 25 వేలు, విశాంతి ఆర్టీసీ కండెక్టర్ చలపతి రూ.10 వేలు అందజేశారు. వైద్యులు శేషం నాయుడు, సంజీవరాయుడుచ కళాధర్, నవీన్,ఎంవి రమణయ్య, మధుసూదన్ రావు, విశ్రాంతి ఉపాధ్యాయుడు పునుగోటి సుబ్రమణ్యం నాయుడు వున్నారు.

సిలికా లారీ పట్టివేత

చిల్లకూరు, సెప్టెంబరు 6: మండలంలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం ఎస్‌ఐ సురేష్‌బాబు ఒక సిలికా లారీ పట్టుకున్నారు. క్రాస్‌రోడ్డు వద్ద ఎస్‌ఐ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఎటువంటి పత్రాలు లేకుండా అక్రమంగా సిలికాను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నోట్ పుస్తకాల పంపిణీ

సూళ్లూరుపేట, సెప్టెంబరు 6: సూళ్లూరుపేటలో నెలవల రాజేష్ జన్మదిన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజేష్ చేతుల మీదుగా కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా షార్ రోడ్డులోని నంద పంక్షన్ హాలులో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టి.సుధాకరెడ్డి, మాధవనాయుడు, ఏజీ కిషోర్ పెంచలయ్య, పార్థసారధి, అలీభాయ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారంపేటలో క్యాన్సర్ పరీక్షలు

పెళ్లకూరు, సెప్టెంబర్, 6 : తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో బంగారంపేటలో శుక్రవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం బంగారంపేటకు పింక్ బస్సులో చేరుకున్న స్విమ్స్ వైద్య బృందం గ్రామస్తులకు క్యాన్సర్ పరీక్షలు చేపట్టారు. స్విమ్స్ వైద్యులు హరిత మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి ఉచితంగా స్విమ్స్‌లో వైద్య సేవలు అందిస్తామన్నారు. సర్పంచు దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు పేరం మధునాయుడు తదితరులు ఉన్నారు.

గుంతలో పడిన ఆవు

క్రేన్‌తో సురక్షితంగా బయటకు తీసిన స్థానికులు



గూడూరు అర్బన్, సెప్టెంబరు6: స్థానిక కోర్టుసెంటర్ సమీపంలో శుక్రవారం రోడ్డుపక్కన తీసివున్న గుంతలో ప్రమాదవశాత్తు ఓ ఆవు పడింది. గ్యాస్ పైపులైన్ల కోసం తీసిన గుంతలో పడివున్న ఆవును గుర్తించిన స్థానికులు క్రేన్‌సాయంతో సురక్షితంగా బయటకు తీశారు.

వినాయక చవితి సంబరాలకు కొనుగోళ్లు



గూడూరులో కిక్కిరిసిన దుకాణాలు, సూళ్లూరుపేటలో వాహనాల్లో తీసుకెళ్తున్న ప్రతిమలు, బాపూజీ వీధిలో మొక్కజొన్న రూపొంచిన వినాయకుడి ప్రతిమ

గూడూరు, సెప్టెంబరు 6: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం గూడూరు పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. శనివారం చవితి పండుగ సందర్భంగా శుక్రవారం నుంచే పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్, ఆసుపత్రిరోడ్డు, కుమ్మరివీధిసెంటర్, గాంధీబొమ్మ సెంటర్, కోర్టు సెంటర్ కూడళ్ల వద్ద వినాయక ప్రతిమలను, గొడుగులు, పూలు, మామిడాకులు, పండ్లు, చెరుకు గడలు తదితర పూజాసామగ్రిని విక్రయించేందుకు చిన్నపాటి దుకాణాలను ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాలలో మట్టి వినాయక ప్రతిమలను అమ్మకానికి ఉంచారు.

నాయుడుపేట : ప్రజలు వినాయక చవితి పండుగకు కొనుగోళ్లల్లో నిమగ్నమయ్యారు. గణనాథుని ప్రతిమల కొనుగోళ్లకు బారులుతీరారు. విధ రకాల జాపత్రిని, అరటి గెలలను, మామిడి ఆకులను అమ్మకాలు చేపట్టారు. పండ్లు, పూలధరలు, అమాంతంగా పెరిగాయి. పండ్లు, పూలు, వస్త్రాలు, పిండిమరల వద్ద భక్తులు బారులు తీరారు.

వెంకటగిరి టౌన్ : పట్టణంలోని బజారువీధి, కాశీపేట, ఎన్‌జేఆర్ సర్కిల్, క్రాస్ రోడ్డు, పాలకేంద్రం ప్రాంతాల్లో వినాయక చవితికి కావాల్సిన పూజా సామగ్రి అమ్మకాలు జోరందుకున్నాయి.

సూళ్లూరుపేట : పట్టణంలోని షార్ బస్టాండు, కచ్చేరివీధిలోని పీర్లచావడి, బాపూజీ వీధిలో భారీ వినాయక ప్రతిమలు పెట్టేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బాపూజీ వీధిలో మొక్కజొన్నతో వినాయకుడి ప్రతిమను ప్రత్యేకంగా రూపొందించి పెడుతున్నారు. పట్టణంతోపాటు గ్రామాల నుంచి వచ్చి ఉత్సవ నిర్వాహకులు గణనాథుని ప్రతిమలు కొనుగోలు చేసుకొని ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్తున్నారు.



నాయుడుపేటలో వినాయక చవితి పూజా సామగ్రి అమ్మకాలు, పండ్లు తదితర సామగ్రి

శ్మశానానికి దారి చూపాలి

మృతదేహంతో విందూరు గ్రామస్తుల ఆందోళన

గూడూరు, సెప్టెంబరు 6: శ్మశానవాటికకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని విందూరు గ్రామంలో గ్రామస్తులు గ్రామసచివాలయం వద్ద మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ శ్మశానవాటికకు గతంలో దారి సౌకర్యం ఉండేదని, ఆ దారిని కొందరు ఆక్రమించుకోవడంతో మృతదేహాలను అంత్యక్రియలకు తీసుకువెళ్లాలంటే అవస్థలు పడుతున్నామని ఆరోపించారు. మరో దారి కూడా గుంతలమయంగా మారడంతో శ్మశానవాటికకు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సివస్తోందన్నారు. గత రెండేళ్లగా ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. శుక్రవారం ఈ గ్రామానికి చెందిన ఆదెమ్మ అనే వృద్ధురాలు మృతిచెందడంతో అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు శ్మశానవాటికకు దారి సౌకర్యం లేకపోవడంతో ఆందోళనకు దిగారు. రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో, సచివాలయ సిబ్బందితో చర్చించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.



మృతదేహంతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

వరద బాధితుల కోసం విరాళాలు



గూడూరు, సెప్టెంబరు 6: స్థానిక బాలాజీ నిమ్మమార్కెట్ కార్యాలయంలో శుక్రవారం నిమ్మమార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 2లక్షలు, చిల్లీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్లీస్ కార్యాలయం వద్ద రూ. 50వేలు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులకు సహాయక చర్యలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిద్దారెడ్డి, పెంచలయ్య, అరికట్ల మస్తాన్‌నాయుడు, వెంకేటశ్వర్లురాజు, బాలకృష్ణంరాజు, శ్రీధర్, వెంకటసుబ్బయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

చిట్టమూరు : విజయవాడలో వరద బాధితుల సహాయార్థం 1.50లక్షల చెక్‌ను ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు చిట్టమూరు మండల టీడీపీ కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు శుక్రవారం అందజేశారు. వరద బాధితులకు తమ వంతుగా ఆదుకోవాలని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు.



ముందస్తు చవితి పూజలు



గూడూరు అర్బన్, సెప్టెంబరు6: నెల్లటూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు వినాయక చవితి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రామయ్య మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలన్నారు. కార్యక్రమంలో బాబు, శేషాద్రి, రమేష్, హిమబిందు, కేశవలక్ష్మి, మనోరమ, విజయ పాల్గొన్నారు. చిల్లకూరు మండలంలోని పారిచెర్లవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు వినాయక చవితి వేడుక నిర్వహించారు. మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రతిమలకు విద్యార్థులు, ఉపాధ్యాయలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుధాకర్, ప్రజేంద్రరెడ్డి, మాధవయ్య, చంద్రశేఖర్, వీవీకుమార్, మంజుశ్రీ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



గూడూరు అర్బన్, సెప్టెంబరు 6: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని ఆరాధించడమేనన్నారు. కార్యక్రమంలో మోహన్, సాయికిరణ్, సనత్, కార్తీక్, మహేష్ పాల్గొన్నారు.

కోట క్రాస్ రోడ్డులో...



కోట, సెప్టెం బరు 6 : కోట పట్టణంలోని క్రాస్ రోడ్డులో శుక్రవారం స్థానిక వ్యాపారవేత్త కట్టా రవి వినాయక చవితి ని పురస్కరించుకొని శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.

జగన్‌కు వాగుకి నదికీ తేడా తెలియదు

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, పెప్టెంబరు 6 : వాగుకి నదికి తేడా తెలియని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహరెడ్డి విజయవాడ వరదల గురించి విమర్శలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు వెంకటగిరికి చెందిన 50 మంది వరద సహాయక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్ తదితరులు వున్నారు.

ప్రభుత్వ భూములు రీ సర్వే చేయాలి : చింతా



వెంకటగిరి టౌన్, సెప్టెంబరు6: ఏర్పేడు నుంచి వెంకటగిరి దాకా ప్రభుత్వం భూములు రీ సర్వే చేయాలని మాజీ ఎంపీ చింతామోహన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ లక్షల ఎకరాలు వైసీపీ ప్రభుత్వ హయాంలో కబ్జాలు చేశారని ఆరోపించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేయగలిగిందల్లా చేస్తున్నారని చెప్పారు. మన్నవరం బీహెచ్‌ఈఎల్ వెంటనే పునః ప్రారంభించాలని, దీంతో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. నడికుడి శ్రీకాహస్తీ రైల్వే పనులు త్వరగతిన ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం : ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట, సెప్టెంబరు 6 : ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరెందరికో ప్రాణదానంచేసే భాగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. టీడీపీ నేత నెలవల రాజేష్ జన్మదినం సందర్భంగా నాయుడుపేట శ్రీనివాస పంక్షన్ హాల్‌లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రఫీ 786 సేవాసంఘ ఆధ్వర్యంలో నిర్వహించి దాదాపు 100 మంది నుంచి రక్తం సేకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెళ్లకూరు : టీడీపీ యువనేత నెలవల రాజేష్ జన్మదినం సందర్భంగా చెంబడిపాలెం గిరిజన కాలనీలోని టీడీపీ నాయకుడు శ్రీపతి ముత్యాలయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.



రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే విజయశ్రీ తదితరులు